# మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
శనివారం | 17 | అక్టోబర్ | 2026 | పేజీలు: 9


## సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం



5 లో









## భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

పి.మీరాహుస్సేన్ ఖాన్

6 లో

- ఇంద్రకీలాద్రిపై భక్తులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించిన ఎంపీ
- భక్తులతో నేరుగా మాట్లాడి సౌకర్యాలు, క్యూ లైన్లలో వేచి ఉండే సమయంపై ఆరా
- చిన్నారులు, వృద్ధులకు వేడి పాలు పంపిణీ
- వైద్య శిబిరం, భద్రతా ఏర్పాట్ల పరిశీలన

-విజయవాడ, మనంబ్యూరో చీఫ్



9 లో

## రెండవ సాధారణ పురపాలక ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర

## నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

7 లో

నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



# నందిగామ మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థిగా డాక్టర్ కందుల అప్పారావు ఖరారు?




నందిగామ, అక్టోబర్ 16, మనం న్యూస్: నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ పదవికి కూటమి అభ్యర్థిగా డాక్టర్ కందుల అప్పారావు పేరు ఖరారైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు అందుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పెద్దలు ఈ మేరకు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. డాక్టర్ కందుల అప్పారావు విద్యావేత్తగా, వైద్యుడిగా పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాతులు కలిగి ఉన్నారు. ఆయన అభ్యర్థిత్వం దాదాపు ఖాయమని, అధిష్ఠానం నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు కూటమి శ్రేణులు చెబుతున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కూటమి నాయకులు దీనిపై స్పందించాల్సి ఉంది.

# ఘనంగా జరిగిన కామ్రేడ్ యాదల నాగేశ్వరరావు సంస్మరణ సభ



చందర్లపాడు,అక్టోబర్ 16,మనం న్యూస్: రైతు కూలీ సంఘం( ఆం.ప్ర) ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ యాదల నాగేశ్వరరావు సంస్మరణ సభను ఆయన స్వగ్రామమైన చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగింది. కామ్రేడ్ నాగేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ (ఎం-ఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముప్పాళ్ళ భార్గవశ్రీ పూలదండతో నివాళులర్పించారు. తరువాత రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎం. రాంబాబు, యు .వీరబాబు స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చల్లపల్లి విజయ,రాష్ట్ర నాయకులు ఎం. కామేశ్వరి,రైతు కూలీ సంఘం పలువురు జిల్లా నాయకులు, గ్రామ నాయకులు, బంధువులు, అభిమానులు , కుటుంబ సభ్యులు అందరూ కామ్రేడ్ నాగేశ్వరరావు చిత్రపటానికి పూలతో ఘనంగా జోహార్లు తెలిపారు. రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ ఎమ్ .రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా కామ్రేడ్ నాగేశ్వరరావు మృతికి ఒక నిమిషం సంతాపం ప్రకటించారు. సిపిఐ (ఎం-ఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముప్పాళ్ళ భార్గవశ్రీ మాట్లాడుతూ- కమ్యూనిస్టు ఉద్యమం , నిర్మాణం ,వారసత్వం ఉన్నటువంటి కొడవటికల్లు గ్రామంలో వాసిరెడ్డి నాగేశ్వరరావు తదితర అమరుల వారసత్వంగా కామ్రేడ్ యాదల నాగేశ్వరరావు తన తుదిశ్వాస వరకు నిలబడ్డాడని అన్నారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకత్వాన నందిగామ ప్రాంతంలో పనిచేస్తూ అమరులైన కామ్రేడ్స్ మందా జార్జి ,కామ్రేడ్ చంద్ర శ్రీమన్నారాయణ , హక్కుల రంగంలో పనిచేసినటువంటి కామ్రేడ్ మహమ్మద్ మన్సూర్ మొ.వారి త్యాగాలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. వీరందరి ప్రభావంతో కామ్రేడ్ యాదల నాగేశ్వరరావు నిలిచి ఎదిగాడు అని అన్నారు.రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వీరబాబు మాట్లాడుతూ ఎన్ని ఒడు దుడుకులు వచ్చినా కామ్రేడ్ నాగేశ్వరరావు సంఘం బాధ్యతలను మీదవేసుకుని ముందుకు సాగుతూ చివరి వరకు నిలబడటం గొప్ప విషయం అని అన్నారు. స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చల్లపల్లి విజయ మాట్లాడుతూ కామ్రేడ్ యాదల నాగేశ్వరరావు రెండవ తరగతి చదువుకున్నప్పటికీ రాజకీయాలను బాగా అర్థం చేసుకొని తాను ఎదుగుతూ, తన కుటుంబాన్ని కూడా చైతన్యవంతులు చేయడంలో చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. సభాధ్యక్షులు యం.రాంబాబు మాట్లాడుతూ- కామ్రేడ్ నాగేశ్వరరావు పేద రైతు కుటుంబంలో జన్మించాడని అన్నారు .ఆయన మేనమామ గారికాడఅయిన చందర్లపాడు మండలం,క ొడవటికల్లు వచ్చి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్న క్రమంలో 1991లో రైతు కూలీ సంఘం పరిచయమైన అప్పటినుంచి తన తుది శ్వాస విడిచే వరకు రైతుకూలీ సంఘంలో చాలా బాధ్యతగా , విశ్వాసంతో, చురుకుగా పని చేశారని ఈ క్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడిగాను, జిల్లా ఉపాధ్యక్షుడు గాను ఎదిగారు అని అన్నారు .అలాగే సాగు నీటి సమస్య విషయంలో ముఖ్యంగా బీటీ- త్రీ పత్తి వంగడాలను, గ్లైఫోసెట్ కలుపు మందును వినియోగించి అక్రమంగా సాగు చేస్తున్న దానిని వెలుగులోకి తెచ్చి ఆందోళన చేసి దానిని నిషేధించే వరకు జరిగిన ఆందోళనలోను, కృష్ణా నదిలో ముక్త్యాల నుంచి విజయవాడ వరకు జల రవాణా కోసం డ్రెడ్జింగ్ పనులు చేయడం వలన నదికి ఇరువైపుల ఉన్న ఎత్తిపోతలపథకాలకు , మంచినీటి ప్రాజెక్టులకు నీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని కనుక దీని పనులను ఆపివేయాలని జరిగిన ఆందోళనలో కామ్రేడ్ నాగేశ్వరరావు చాలా చురుకుగా పాల్గొన్నాడని గుర్తు చేశారు. ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను నాగేశ్వరరావు ఇచ్చిన చైతన్య స్ఫూర్తితో పోరాడి పరిష్కరించుకోవాలని.. ఇదే కామ్రేడ్ నాగేశ్వరరావుకు మనమిచ్చే నివాళి అవుతుందని ముగించారు... ఈసభలో ఇంకా పలువురు ప్రసంగించారు.

# శ్రీదేవి అలంకారంలో గోళ్ళమూడి పార్వతమ్మ

▶▶ ఘనంగా బతుకమ్మ సంబరాలు



నందిగామ, అక్టోబర్ 16, మనం న్యూస్: గోళ్ళమూడి శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతీ అమ్మవారు నేడు శ్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీ స్వరూపిణిగా అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అదే ఆలయ ప్రాంగణంలో మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులు సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ ఆటపాటలతో సందడి చేశారు. గౌరీదేవికి ప్రతీక అయిన బతుకమ్మను పూజించడం ద్వారా సౌభాగ్యం, సుఖసంతోషాలు కలుగుతాయని మహిళలు విశ్వసిస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో ఆటపాటలతో పల్లె సందడి లో మహిళలు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకుని నందిగామ మండలంలోని పలు గ్రామాలలో బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, మండలంలోని గోళ్ళమూడి అంబారుపేట, మాగల్లు మునగచర్ల గ్రామాల్లో తంగేడు కానుక పలు రకాల పువ్వులతో బతుకమ్మలను అందంగా తయారు చేసిన గౌరీ దేవికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.. పద్ధతుల మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ కథలు చెప్పుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూలా నక్షత్రం – సరస్వతీ దేవి అలంకారంలో జ్ఞాన ప్రదాయినిగా శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరీ అమ్మవారు



నందిగామ, అక్టోబర్ 16, మనం న్యూస్: నందిగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి అంకానికి చేరుకున్నాయి. నేడు మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో జ్ఞాన ప్రదాయినిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. మూల నక్షత్రం దేవీ నవరాత్రులలో మూల నక్షత్రానికి అత్యంత విశిష్టత ఉంది. ఈ రోజును సరస్వతీ దేవి జన్మ నక్షత్రంగా భావిస్తారు. అందుకే ఈ రోజున సరస్వతీ పూజ చేస్తే విద్య, బుద్ధి, జ్ఞానం వృద్ధి చెందుతాయని శాస్త్ర వచనం. సరస్వతీ దేవి తెల్లని వస్త్రాలు, వీణ, పుస్తకం ధరించి సత్వ గుణానికి ప్రతీకగా ఉంటుంది. వాసవి అమ్మవారు స్వయంగా త్రిశక్తి స్వరూపిణి. సరస్వతీ అలంకారంలో ఆమెను దర్శించడం అంటే విద్యార్థులకు, ఉద్యోగార్థులకు అత్యంత శుభప్రదం. అహింసా మూర్తి అయిన వాసవి, జ్ఞాన మూర్తి అయిన సరస్వతిగా మారి భక్తుల అజ్ఞానాన్ని తొలగిస్తోంది. ఉదయం 5 గంటలకే ఆలయం తెరిచి అమ్మవారికి పంచామృతాభిషేకం, సరస్వతీ సూక్తం, మేధా సూక్త పారాయణం చేశారు. వందలాది చిన్నారులకు ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యార్థులు తమ పుస్తకాలు, పెన్నులు అమ్మవారి పాదాల వద్ద ఉంచి పూజలు చేశారు. ఆలయాన్ని తెల్లని పూలతో, తెల్లని విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం సరస్వతీ దేవి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చవట నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న మరిడి మహాలక్ష్మి అమ్మవారు

నందిగామ, అక్టోబర్ 16, మనం న్యూస్: నందిగామ పట్టణంలోని మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నేడు మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లని వస్త్రాలు, చేతిలో వీణ, పుస్తకంతో జ్ఞాన ప్రదాయినిగా అమ్మవారు దర్శనమిస్తుండగా, భక్తులు తన్మయత్వంతో దర్శించుకున్నారు. అర్చక స్వాములు అమ్మవారికి పంచామృతాభిషేకం, సరస్వతీ సూక్త పారాయణం, కుంకుమార్చన, ప్రత్యేక పుష్పార్చనతో వైభవంగా పూజలు చేశారు. విద్యార్థులు తమ పుస్తకాలు, కలాలతో అమ్మవారి సన్నిధిలో పూజలు చేయించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, పలువురు అధికారులు.

నందిగామ,అక్టోబర్ 16,మనం న్యూస్: నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిత్తూరు శ్రీధర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు, ఎండోమెంట్ అధికారులు అర్చకులు ఉదయభానుకు అమ్మవారి శేష వస్త్రం ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు..ళ



# నందిగామలో మొదలైన కౌన్సిలర్ నామినేషన్ల పర్వం

**▶▶ తొలిరోజు నామినేషన్లకు ఆశించిన స్పందన కరువు**

**▶▶ పత్రాల పరిశీలనలో అభ్యర్థులు**

నందిగామ, అక్టోబర్ 16, మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థుల కోసం శుక్రవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. పట్టణ పరిధిలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ఎన్నికల అధికారులు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేసేందుకు వీలుగా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అయితే తొలిరోజు ఉదయం నుంచే నామినేషన్లు సమర్పించేందుకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తారని భావించినప్పటికీ, ప్రారంభ సమయంలో ఆశించిన స్థాయిలో నామినేషన్లు దాఖలు కాలేదు.

**పత్రాలపై సందేహాలు.. అధికారులను సంప్రదించిన అభ్యర్థులు**

నామినేషన్ దాఖలు చేయడానికి అవసరమైన పత్రాలు, వాటి వివరాలు, ఏవైనా అదనపు ధ్రువపత్రాలు సమర్పించాలా అనే అంశాలపై పలువురు అభ్యర్థుల్లో సందేహాలు నెలకొన్నాయి. దీంతో నామినేషన్లు సమర్పించడానికి వచ్చిన కొందరు అభ్యర్థులు ముందుగా తమ పత్రాలను సరిచూసుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకునేందుకు ఎన్నికల అధికారులను సంప్రదించారు.





**శుక్రవారం సెంటిమెంట్.. మధ్యాహ్నంపై ఆశలు!**

చాలామంది అభ్యర్థులు శుక్రవారాన్ని శుభదినంగా భావించడంతో తొలిరోజే నామినేషన్లు దాఖలు చేస్తారని రాజకీయ వర్గాల్లో అంచనాలు ఉన్నాయి. అయితే ఉదయం నుంచి నామినేషన్ల సమర్పణలో కనిపించిన మందగమనం ఆసక్తికరంగా మారింది. పత్రాల పరిశీలన, సందేహాల నివృత్తి అనంతరం మధ్యాహ్నం నుంచి నామినేషన్ల సమర్పణ పెరిగే అవకాశం ఉందని భావించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, తహసీల్దార్ సురేష్ బాబు అందుబాటులో ఉండి ప్రక్రియను పర్యవేక్షించారు. అభ్యర్థులకు సహకరించేందుకు సెక్షన్ల వారీగా అధికారులను నియమించి, పత్రాలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసే ఏర్పాట్లు చేశారు.

**రెండో రోజు నామినేషన్లపై ఆసక్తి**

తొలిరోజు ఉదయం నామినేషన్ల దాఖలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రెండో రోజు, శనివారం అభ్యర్థుల నుంచి స్పందన పెరుగుతుందా అన్న ఆసక్తి నెలకొంది. అయితే నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసే వరకు ఎంతమంది అభ్యర్థులు బరిలో నిలుస్తారో స్పష్టత రానుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, తొలిరోజు అభ్యర్థుల ప్రధాన దృష్టి పత్రాలను సిద్ధం చేసుకోవడం, నిబంధనలను తెలుసుకోవడంపైనే కనిపించింది. రానున్న రోజుల్లో నామినేషన్ల దాఖలు వేగం పుంజుకుంటుందా? ప్రధాన పార్టీల నుంచి ఎంతమంది అభ్యర్థులు బరిలోకి దిగుతారు? అన్నది ఆసక్తికరంగా మారింది.

## నందిగామ మున్సిపాలిటీ సీపీఎం చైర్మన్ అభ్యర్థిగా సయ్యద్ ఖాసీం



నందిగామ, అక్టోబర్ 16, మనం న్యూస్: నందిగామ మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికల్లో సీపీఎం తరఫున చైర్మన్ అభ్యర్థిగా సయ్యద్ ఖాసీం పోటీ చేయనున్నారు. ఈ మేరకు సీపీఎం నందిగామ పట్టణ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు పట్టణ కార్యదర్శి తెలిపారు. మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అవినీతి రహిత పాలన కోసం సీపీఎం పోటీ చేస్తోందని, చైర్మన్ అభ్యర్థిగా ప్రజల్లో మంచి పట్టున్న సయ్యద్ ఖాసీం ను బరిలోకి దింపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రేపు ఉదయం సయ్యద్ ఖాసీం తో పాటు సీపీఎం వార్డు కౌన్సిలర్ అభ్యర్థులందరూ నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి సీపీఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## నారీశక్తి కార్యక్రమం కింద 20 వేల మంది మహిళా సలహాదారుల నియామకం

ICICI Life INSURANCE

గుంటూరు అక్టోబర్ 16 మనం న్యూస్: మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 2027 ఆర్థిక సంవత్సరం నాటికి దేశవ్యాప్తంగా 20 వేల మంది మహిళా సలహాదారులను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. నవరాత్రి సందర్భంగా 'నారీశక్తి' కార్యక్రమం కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కంపెనీ ఏజెన్సీ వ్యాపారంలో ఇప్పటికే 45 శాతం వాటా మహిళా సలహాదారులదే కావడం విశేషం. సెప్టెంబర్ 30, 2026 నాటికి సంస్థలో 78 వేలకు పైగా మహిళా సలహాదారులు సేవలందిస్తున్నారు. కంపెనీ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమీష్ బ్యాంకర్ మాట్లాడుతూ, ప్రతిభకు లింగభేదం లేదని, వినియోగదారుల అవసరాలను గుర్తించి తగిన బీమా పరిష్కారాలు సూచించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బెంగళూరు, కేరళ, ముంబై వంటి ప్రాంతాల్లో మహిళా సలహాదారుల వాటా 50 శాతాన్ని మించిందన్నారు. రెండేళ్ల క్రితం ప్రారంభించిన నారీశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ, అవసరమైన మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సలహాదారుల్లో 47 శాతం మంది పదేళ్లకు పైగా సంస్థతో అనుబంధం కలిగి ఉండగా, 500 మందికి పైగా ఎండీఆర్టీ అర్హత సాధించారు. ఎలాంటి ముందస్తు పెట్టుబడి లేకుండా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందని సంస్థ వెల్లడించింది.

# ఐదు రకాల స్పిరిట్స్‌తో సీగ్రామ్స్ ఎక్స్‌క్లామేషన్



గాంధీనగర్ అక్టోబర్ 16 మనం న్యూస్: పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఆంధ్రప్రదేశ్లో సీగ్రామ్స్ ఎక్స్క్లామేషన్ బ్రాండ్ను ప్రారంభించింది. గత 30 ఏళ్లలో సంస్థ చేపట్టిన ప్రతిష్ఠాత్మక ఆవిష్కరణల్లో ఇది ఒకటని ప్రకటించింది. విస్కీ, వోడ్కా, జిన్, రమ్, బ్రాందీ అనే ఐదు రకాల స్పిరిట్స్ను ఒకే బ్రాండ్ పరిధిలో, ఒకే ధరల శ్రేణిలో అందించడం దీని ప్రత్యేకత. 26-30 ఏళ్ల వయస్సు గల యువ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని, అందుబాటులో ఉండే ప్రీమియం ధరల్లో విభిన్న రుచులను అందించడమే లక్ష్యంగా రూపొందించారు. ప్రతి ఏడాది రెండు కోట్లకు పైగా వినియోగదారులు చట్టబద్ధమైన మద్యపాన వయస్సులోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ బ్రాండ్కు అవకాశాలు ఉన్నాయని సంస్థ పేర్కొంది. పెర్నోడ్ రికార్డ్ ఇండియా సీఈఓ జీన్ టౌబోల్ మాట్లాడుతూ, ఆధునిక వినియోగదారుల అభిరుచులు, సామాజిక సమావేశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎక్స్క్లామేషన్ను రూపొందించినట్లు తెలిపారు. ఐదు విభాగాల్లోనూ ప్రత్యేకమైన తయారీ విధానాలు, రుచులు, డిజైన్లతో ఉత్పత్తులను అందిస్తున్నట్లు వివరించారు. విస్కీలో స్కాచ్ మాల్ట్స్, బ్రాందీలో భారతీయ, ఫ్రెంచ్ ద్రాక్ష మిశ్రమం, రమ్లో భారతీయ బెల్లం రమ్తో పాటు జమైకా స్పిరిట్స్ వినియోగించడం ప్రత్యేకతలని సంస్థ వెల్లడించింది.

# కాంగ్రెస్ పతనానికి రాహుల్ గాంధీ నాయకత్వమే కారణమా?




గాంధీనగర్ అక్టోబర్ 16 మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ వరుస ఎన్నికల పరాజయాలు, నాయకత్వ వైఫల్యాలు రాజకీయంగా ఆ పార్టీ భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషణ పేర్కొంది. ఎన్నికల్లో ఓటములకు దారితీసిన వ్యూహాత్మక లోపాలను అంగీకరించి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన కాంగ్రెస్ నాయకత్వం, అందుకు బదులుగా ఇతరులపై ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ ఎన్నికల పరాజయాలను ఎదుర్కొంటుండగా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాలతో బీజేపీ తన రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించుకుందని పేర్కొంది. గుజరాత్ నుంచి బెంగాల్ వరకు, త్రిపుర నుంచి రాజస్థాన్ వరకు కాంగ్రెస్ ప్రభావం తగ్గిందని విశ్లేషించింది. ఎన్నికల పతనం 2024 తర్వాత ప్రారంభమైన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ముందే మొదలైందని, అయినప్పటికీ రాహుల్ గాంధీ ఆ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారని పేర్కొంది. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ తన పూర్వ వైభవాన్ని తిరిగి సాధించేందుకు దీర్ఘకాలంగా ప్రయత్నిస్తోందని తెలిపింది. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ భారీ మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని అమిత్ షా అంచనా వేసిన నేపథ్యంలో, బీజేపీ బలానికి మోదీ నాయకత్వం, దీర్ఘకాలిక రాజకీయ దార్శనికత, సంస్థాగత సామర్థ్యమే ప్రధాన కారణాలని విశ్లేషణ పేర్కొంది. ఎన్నికల పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకోవడం ప్రతి రాజకీయ పార్టీకి అవసరమని స్పష్టం చేసింది.

## స్విగ్గీలో మల్టీ రెస్టారెంట్ ఆర్డరింగ్ సేవలు ప్రారంభం




గాంధీనగర్ అక్టోబర్ 16 మనం న్యూస్: పండగల సీజన్లో వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన ఆహార సేవలు అందించేందుకు స్విగ్గీ తన యాప్లో మల్టీ రెస్టారెంట్ ఆర్డరింగ్ ఫీచర్ను ప్రారంభించింది. ఈ సదుపాయం ద్వారా వినియోగదారులు ఐదు రెస్టారెంట్ల వరకు తమకు నచ్చిన వంటకాలను ఎంపిక చేసుకుని, ఒకే చెల్లింపుతో ఆర్డర్ చేయవచ్చు. కుటుంబ సమావేశాలు, దీపావళి వేడుకలు, వారాంతపు విందుల సమయంలో వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల వంటకాలను ఎంచుకునేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. వినియోగదారులు వేర్వేరు కార్టులను రూపొందించడం, వాటిని పక్కపక్కన పోల్చడం, ఒకే చెక్అవుట్ ద్వారా చెల్లించడం, అన్ని ఆర్డర్లను ఒకే ట్రాకింగ్ స్క్రీన్ పర్యవేక్షించడం చేయవచ్చు. ప్రతి రెస్టారెంట్లో ఆహారం విడివిడిగా తయారై స్వతంత్రంగా డెలివరీ అవుతుంది. స్విగ్గీ ఫుడ్ మార్కెట్ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ్ భాకూ మాట్లాడుతూ, వినియోగదారులు తమకు ఇష్టమైన రెస్టారెంట్లు, వివిధ వంటకాల మధ్య ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఈ సేవ కల్పిస్తుందని తెలిపారు. స్విగ్గీ పరిశోధన ప్రకారం, 55 శాతం మంది వినియోగదారులు ఒకే సెషన్లో రెండు కార్టులను రూపొందిస్తున్నారు. ఈ ఫీచర్ను దేశవ్యాప్తంగా 720కి పైగా నగరాల్లో అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ వెల్లడించింది.

## దేశంలో తొలి ప్రీపెయిడ్ ఫ్యామిలీ ప్లాన్ను ప్రవేశపెట్టిన వీ




గాంధీనగర్ అక్టోబర్ 16 మనం న్యూస్: టెలికాం రంగంలో కొత్త ఆవిష్కరణకు తెరతీస్తూ వొడాఫోన్ ఐడియా (వీ) భారతదేశంలోనే తొలి ప్రీపెయిడ్ ఫ్యామిలీ ప్లాన్ను ప్రవేశపెట్టింది. 'వీ పే సబ్ హైన్ వీఐపీ' ఆలోచనతో రూపొందించిన ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు దేశంలోని వివిధ టెలికాం సర్కిళ్లలో ఉన్న కుటుంబ సభ్యులతో డేటాను పంచుకోవడంతోపాటు రీఛార్జీలపై ప్రత్యేక రాయితీలు పొందవచ్చు. యాక్టివ్ ప్రీపెయిడ్ సబ్స్క్రైబర్లు వీ యాప్లో ఒక ప్రైమరీ సభ్యుడు, ముగ్గురు సెకండరీ సభ్యులతో కుటుంబ గ్రూపును ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రతి సభ్యుడు తమ సొంత ప్రీపెయిడ్ ప్లాన్, వ్యాలిడిటీని కొనసాగిస్తూనే అవసరమైనప్పుడు ఒకేసారి 500 ఎంబీ డేటాను ఇతర సభ్యులతో పంచుకోవచ్చు. వీ యాప్ ద్వారా చేసే ప్రతి రీఛార్జ్పై కుటుంబ సభ్యులందరికీ 10 శాతం వరకు గ్యారెంటీ డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ప్లాన్ ప్రీపెయిడ్ సేవలను మరింత సులభతరం చేస్తుందని వీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అవ్నీష్ ఖోస్లా తెలిపారు. బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్తో రూపొందించిన ప్రచార కార్యక్రమం ద్వారా ఈ ప్లాన్ ప్రత్యేకతలను సంస్థ ప్రజల్లోకి తీసుకెళ్లింది.

# జగ్గయ్యపేటలో తొలి రోజు నామినేషన్లు నిల్



**జగ్గయ్యపేట అక్టోబర్ 16 మనం న్యూస్:** జగ్గయ్యపేట మున్సిపాలిటీలో తొలిరోజు నామినేషన్లు ఎవరు దాఖలు చేయలేదు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అధికారులు నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన ఏ ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు. శుక్రవారం మూలా నక్షత్రం కలిసి రావడంతో మంచి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేస్తారని భావించినా తొలి రోజు నామినేషన్లు దాఖలు కాకపోవడం విశేషం. తెలుగుదేశం చైర్మన్అభ్యర్థిని అధికారికంగా ఇంకా ప్రకటించకపోవడం, జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య ఏ వార్డుల పోటీ చెయ్యాలి అని అంశం ఇంకా ఖరారు కాకపోవడం, అలానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్పు తదితర అంశాలు నామినేషన్ల దాఖలు పై ప్రభావం చూపాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఘనంగా మూలా నక్షత్రం వేడుకలు

**పెనుగంచిప్రోలు అక్టోబర్ 16 మనం న్యూస్:** శ్రీ దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, నిత్య కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఈరోజు మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేకంగా సరస్వతి దేవి అలంకరణ చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించి, పెన్నులు పుస్తకాలు పలకలు పంపిణీ చేశారు. వారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ జంగం శ్రీనివాసరావు,



సూపర్నెంట్ లక్ష్మణ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణ మనోహర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ నుండి పత్రాలు అందుకున్న మాగంటి దంపతులు

**▸▸ బొమ్ములూరులో ప్రత్యేక పూజలు**

**హనుమాన్ జంక్షన్: అక్టోబర్ 16 ( మనం న్యూస్ ):** ఏలూరు మాజీ ఎంపీ, మాజీ మంత్రి మాగంటి బాబు శుక్రవారం తన సతీమణి పద్మవల్లిదేవి, ఏలూరు జిల్లాకు చెందిన తన అనుచరగణంతో కృష్ణాజిల్లా బొమ్ములూరు వచ్చారు.ఏలూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ గా తన సతీమణిని బరిలోకి దింపాలని భావిస్తున్న మాగంటి బాబు, బొమ్ములూరులో విశ్వహిందూ పరిషత్ నేషనల్ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా భవానీ భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న నిరంతర అన్నదాన శిబిరాన్ని సందర్శించి, కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తన సతీమణి పద్మవల్లీదేవి అభ్యర్థిత్వానికి సంబంధించిన పత్రాలను పుట్టగుంట సతీష్ కుమార్ చేతుల మీదుగా స్వీకరించారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,మాజీ జడ్పీ చైర్మన్ గద్దె అనురాధలకు సతీష్ కుమార్ చేతుల మీదుగా బి ఫారాలు అందుకోవడం సెంటిమెంట్ గా పాటిస్తారని, తనకూ ఈసారి వారిరువురి మాదిరిగా అదృష్టం వరించాలని పుట్టగుంట సతీష్ కుమార్ చేతుల మీదుగా పూజలు నిర్వహించి అభ్యర్థిత్వ పత్రాలను తీసుకున్నట్లు, వీటిని అధిష్టానానికి అందజేయనున్నట్లు మాగంటి బాబు తెలిపారు. ఏలూరు జిల్లాలో అత్యంత సీనియర్ నాయకులుగా ఉండి ఎడమొహం పెడమొహంగా ఉండే మాగంటి బాబు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఇరువురికీ పుట్టగుంట అత్యంత సన్నిహితుడు కావడంతో స్థానిక ఎన్నికల్లో ఇద్దరిని సమన్వయం చేయడానికి రంగంలోకి దిగారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.



# జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్అభ్యర్థినిగా హఫీ జున్నీ సా

**▸▸ అనూహ్యంగా అభ్యర్థిత్వం నుంచి వెనక్కి తగ్గిన ఇంటూరి శ్రీలత**



**జగ్గయ్యపేట అక్టోబర్ 16 మనం న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా ను ప్రకటించారు. గురువారం అంతా మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ సతీమణి శ్రీలత పేరు వినిపించినా అనూస్యంగా చైర్మన్ అభ్యర్థి విషయంలో మార్పులు జరిగాయి. శుక్రవారం ఉదయం చైర్మన్ అభ్యర్థి హఫీజున్నిసా, నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు తో కలిసి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగ్గయ్య పేట మున్సిపల్ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హాఫీ జున్నేసా పేరును నేతలు అధికారికంగా ప్రకటిస్తున్నట్లు నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి హ్యాపీ జున్నీసా మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు తాము పోటీ చేస్తున్నామని తొలినుంచి తన అభ్యర్థిత్వమే పరిశీలనలో ఉన్న విషయాన్ని తెలిపారు.జగ్గయ్యపేటలో ప్రజల మద్దతుతో అనూహ్య విజయం సాధిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను , గత జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని జగ్గయ్యపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేయటం ఖాయమని ఈ సందర్భంగా నేతలు తెలిపారు.

## చైర్మన్ అభ్యర్థి మార్పుపై భిన్న కథనాలు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మార్పు అంశంపై శుక్రవారం పట్టణంలో రకరకాల కథనాలు చక్కర్లు కొట్టాయి. బలమైన అభ్యర్థి అనుకున్న ఇంటూరి శ్రీలత అనూహ్యంగా వెనక్కు తగ్గటం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం షాక్ కు గురయ్యారని చెప్పవచ్చు.

# అభివృద్ధిని చూసి జగన్ తట్టుకోలేక శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు

**▸▸ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆగ్రహం**

**నెల్లూరు, అక్టోబర్ 16 (మనం న్యూస్):** గత వైసీపి ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని, అందుకే ప్రజలు చైతన్యంతో ఆలోచించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా సాగుతుంటే, ఓర్వలేక జగన్ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. గతంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల పాటు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయడమే కాకుండా, ఎన్నికలను అడ్డుకునేందుకు కోర్టులను ఆశ్రయించిన చరిత్ర వారిదని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ రాష్ట్రంలో దౌర్జన్యాలకు పాల్పడాలని చూస్తున్నారని, నామినేషన్ల తొలిరోజే పుంగనూరు, రాయచోటి, తిరుపతి తదితర ప్రాంతాల్లో వైసిపి నేతలు తీవ్ర అరాచకాలు సృష్టించారని ధ్వజమెత్తారు. కొట్టుకుంటూ, తొక్కుకుంటూ పోవాలి అంటూ వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు



అత్యంత దారుణంగా ఉన్నాయని, ఇలాంటి పిచ్చిపిచ్చి చేష్టలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని, దమ్ముంటే ప్రజల్లోకి వచ్చి అక్కడే తేల్చుకుందామని ఎమ్మెల్యే కోటంరెడ్డి సవాల్ విసిరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసిపి గెలిచే ప్రసక్తే లేదని, ఏదో ఒకట్రెండు స్థానాల్లో గెలిచినా ఆ పార్టీ వల్ల ప్రజలకు నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని ఓటర్లు స్పష్టంగా ఉన్నారని తెలిపారు. ఐటీడీపీ కార్యకర్తలను వైసిపి నేతలు బెదిరించడాన్ని తీవ్రంగా తప్పుపడుతూ, తామింకా అధికారంలోనే ఉన్నామనే భ్రమల్లో వైసిపి నేతలు బతుకుతున్నారని, పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అరాచక శక్తులపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో మళ్లీ వైసిపి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని స్పష్టం చేస్తూ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ కూటమి మేయర్ అభ్యర్థి లక్ష ఓట్ల భారీ మెజార్టీతో గెలవబోతున్నారని, 72 డివిజన్లలో నూటికి నూరు శాతం కార్పొరేటర్ స్థానాలను కూటమి అభ్యర్థులే కైవసం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ చూడని రీతిలో నెల్లూరు నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో నెల్లూరును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని వివరించారు. నెల్లూరు రూరల్ పరిధిలో వైసిపి నేతలు ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడినా టీడీపీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకూ తాను అండగా ఉంటానని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భరోసా ఇచ్చారు. మరో వైపు రూరల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వైసీపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కార్యాలయానికి రాగా వారందరికీ కోటంరెడ్డి టిడిపి కండువాలు పెట్టి పార్టీలోకి ఆహ్వానించారు.

# నెల్లూరు నగర నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**▸▸ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంపై.. విశ్వాసంతో పార్టీలో చేరిన 400 కుటుంబాలు**



**నెల్లూరు: అక్టోబర్ 16 (మనం న్యూస్)** నెల్లూరు వైసీపీ సిటీ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి వైసిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి మేయర్ అభ్యర్థి ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ముజీర్ వారి సతీమణి 54వ డివిజన్ కార్పొరేటర్ షఫీయా బేగం వారి అనుచరుగణం 300 కుటుంబాలు అలాగే టిడిపి నుంచి యలమంద రెడ్డి వారి అనుచరుగణం 100 కుటుంబాలు మొత్తం 400 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి వైసిపి నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మేయర్ అభ్యర్థి ఆనం విజయకుమార్ రెడ్డి,పార్టీ కండువా వేసి సాధారంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వానికి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆధరణే అందుకు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ రోజు అధికార పార్టీ నుంచి 400 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కూటమి ప్రభుత్వం మూడేళ్లలోనే ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక,అక్రమ కేసులు,అవినీతి కార్యక్రమాలతో చంద్రబాబు నాయుడు దోచుకో దాచుకో అన్న విధంగా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వాన్ని మళ్ళీ ప్రజలు కోరుకుంటున్నారని త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో నెల్లూరు నగరంతో పాటు ఈ రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో ..వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేయనుందని అన్నారు. ఈరోజు పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వస్తున్న వారికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం గౌరవం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ సెక్రటరీ పెర్నాటి కోటేశ్వర రెడ్డి, 14 డివిజన్ ఇన్ చార్జ్ గిరి రెడ్డి, 53వ డివిజన్ ఇన్ చార్జ్ వెంగళ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుచ్చి మున్సిపాలిటీ వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన షేక్ షకీల బేగం

**▶▶ మైనారిటీలకు అవకాశం ఇచ్చినందుకు మాజీ సీఎం జగన్, మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు**

బుచ్చిరెడ్డిపాలెం: అక్టోబర్ 16 (మనం న్యూస్) బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ ఎన్నికలకు మొదటి నామినేషన్ దాఖలు అయింది. వైసిపి అభ్యర్థిగా షేక్ షకీల బేగం శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మాజీమంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తో కలిసి వైసిపి కార్యకర్తలతో ఆమె మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో మైనారిటీలకు అవకాశం కల్పించి పెద్దపీట వేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి,మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేసి తమను గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి వెళ్లారు మాజీ మంత్రి కోవూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# ఆరేళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ

**▶▶ కానుమోలు హైస్కూల్లో కళ్ళేపల్లి నారాయణరావు,లక్ష్మీ దంపతుల సరస్వతి దేవికి పూజలు**




హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 16 ( మనం న్యూస్ ): దసరా నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సరస్వతి అమ్మవారి పూజా కార్యక్రమాన్ని ఆలయ నిర్మాణ దాత కళ్ళేపల్లి నారాయణరావు, లక్ష్మీ దంపతులు నిర్వహించారు. సరస్వతీ దేవి కి గుడి కట్టించి విగ్రహాన్నిఏర్పాటుచేసిన గత ఆరు సంవత్సరాలుగా కానుమోలు హైస్కూలు నందు దాత లయన్ కళ్లేపల్లి నారాయణరావు, లక్ష్మీ. దంపతులచే ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్, లయన్ తాడి రంగారావు ,రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు,లయన్ అక్కినేని రాఘవేంద్ర రావు , ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర రావు, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ సీనియర్ ఫోటో గ్రాఫర్లు , మోగంటి వెంకటేశ్వరరావు ( కొండ ) అంబళ్ల వెంకట రంగారావు ( తాత ),చింతయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి బహుమతులు అందజేశారు తదనంతరం స్వీటు ,హాట్ పంపిణీ చేశారు.

# సీగ్రామ్స్ ఎక్స్‌క్లామెట్ ఆన్ను ప్రారంభించిన పెర్నోడ్ రికార్డ్ ఇండియా



రాజమండ్రి,అక్టోబర్, 16,(మనం న్యూస్) : పెర్నోడ్ రికార్డ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్లో సీగ్రామ్స్ ఎక్స్క్లమేట్ ఆన్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. గత 30 ఏళ్లలో కంపెనీ చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆవిష్కరణ ఇది. సీగ్రామ్స్ ఎక్స్క్లమేట్ ఆన్ భారతదేశానికి ఒక ప్రత్యేకమైన బ్రాండ్ పోర్ట్‌ఫోలియో ఇది విస్కీ, వోడ్కా, జిన్, రమ్ మరియు బ్రాందీ అనే ఐదు విభిన్న స్పిరిట్ కేటగిరీలను కలిగి ఉంది. ఇవన్నీ ఒకే ప్రీమియం బ్లెండెడ్ శ్రేణిలో ఒకే ధరకే అందించబడతాయి. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న యువ వినియోగదారుల అవసరాలను తీర్చడానికి ఈ బ్రాండ్ ఎంట్రీ స్థాయి ప్రీమియం ధరల శ్రేణిలో వ్యూహాత్మకంగా గణనీయమైన స్థానంలో ఉంచబడింది. ఇందు కోసం లక్ష్యంగా 26 నుంచి 30 సంవత్సరాల వినియోగదారులు ఎంచుకోబడ్డారు. ఈ వినియోగదారులు సులభంగా అభిప్రాయాలు వ్యక్తం చేస్తారు మరియు విలక్షణమైన ఉత్పత్తి వైపు ఆకర్షితులవుతారు. వీరు శక్తివంతమైన సామాజిక సమూహాలుగా కలుస్తారు మరియు మహిళలు, మగవారు కలిసి సమావేశమైనప్పుడు ప్రతి ఒక్కరికి పానియాల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి. అది జిన్, వోడ్కా, రమ్ మరియు బ్రాండీ వంటి విస్కీని మించిన శ్రేణుల్లో అభివృద్ధిని వివరిస్తుంది. ప్రతి ఏడాది చట్టబద్ధంగా మద్యం సేవించే వయస్సులోకి 20 మిలియన్స్ కి పైగా వినియోగదారులు ప్రవేశిస్తుండటంతో, అందుబాటులో ఉండే ప్రీమియం ధరలకి నాణ్యతతో కూడిన ఆల్కహాల్ కోసం డిమాండ్ ఉన్న మార్కెట్ ఆవశ్యకతను ఎక్స్క్లమేట్ ఆన్ పరిష్కరించింది. బ్రాండ్ యొక్క 'ఇది ఎక్స్క్లమేట్ ఆన్ సమయం' ప్రతిపాదన, భారతదేశంలోని ఆధునిక తరం వినియోగదారుల కోసం సాధారణ క్షణాలను అసాధారణ అనుభవాలుగా మార్చే ఒక ఉత్ప్రేరకంగా దీనిని నిలబెడుతుందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా అధికారి జీన్ టోబౌల్ తెలిపారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బొమ్మిశెట్టి



హనుమాన్ జంక్షన్: అక్టోబర్ 16 ( మనం న్యూస్ ): మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆలయ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి రామారావు కుటుంబ సభ్యులతో వారి ఇంటి వద్ద నుంచి బయలుదేరి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రచార వెంకటేశ్వరరావు నారికిమల్లి ప్రసాద్ , గార్లపాటి రామకృష్ణ, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సరస్వతి అలంకారం (మూలా నక్షత్రం) సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సరస్వతీ పూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

## బంగారు వీణతో భక్తులకు చదువుల తల్లి సాక్షాత్కారం

విజయవాడ,ఇంద్రకీలాద్రి,అక్టోబర్,16,(మనం న్యూస్): శరన్నవరాత్రుల్లో భాగంగా 6వ రోజైన నిజ ఆశ్వయుజ శుద్ధ షష్టి శుక్రవారంనాడు ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకద ుర్గమ్మ సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రానికి దసరా శరన్నవరాత్రుల్లో ఎంతో విశిష్టత ఉంది. అందుకే ఆశ్వయుజ శుద్ధ షష్టి నాడు చదువుల తల్లిగా కొలువుదీరే దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతారు. త్రిశక్తి స్వరూపిణి నిజస్వరూపాన్ని సాక్షాత్కారింపజేస్తూ శ్వేత పద్మాన్ని అధిష్టించిన దుర్గామాత తెలుపు రంగు చీరలో బంగారు వీణ, దండ, కమండలం ధరించి అభయముద్రతో సరస్వతీ దేవిగా భక్తులను అనుగ్రహిస్తుంది. ఈ రోజున అమ్మవారికి గారెలు, పూర్ణాలను నైవేద్యంగా సమర్పిస్తారు.సరస్వతి దేవిని చదువుల తల్లిగా అరాధిస్తారు.



## ఎన్నికల సమీక్షలో పాల్గొన్న కూటమి నేతలు

విజయవాడ అక్టోబర్ :16 (మనం న్యూస్ ప్రతినిధి) మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా జిల్లా అధ్యక్షులు గద్దె అనురాధ. అధ్యక్షతన జరిగిన 'సమీక్షా సమావేశం'లో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని,జిల్లా ఎన్నికల ఇంచార్జి జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహనరావు,బోండా ఉమామహేశ్వరావు,మంతెన సత్యనారాయణ, బుద్ధా వెంకన్న, మరియు జనసేన నాయకులు వంగవీటి రాధాకృష్ణ,సామినేని ఉదయభాను,బీజేపీ నాయకులు హాజరయ్యారు.



## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



అమరావతి, అక్టోబర్,16,(మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం మరియు ఎ.పి.ఎన్.జి.జి. ఓ.యస్ అభ్యర్థన మేరకు అక్టోబర్ 19,2026, సోమవారం, మహర్నవమి పండుగను, పురస్కరించుకుని, సెలవు దినంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సంఘం తరపున ధన్యవాదాలు తెలియచేశారు. విజయ దశమి నవరాత్రులలో భాగంగా వచ్చే మహర్నవమి విశిష్టతను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ప్రభుత్వ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సెలవు దినానికి ప్రతిగా నవంబర్ 14,2026 వ తేదీన, రెండవ శనివారం పని దినంగా పరిగణిస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొంది.

# పుట్టగుంట వెంకట సతీష్ హెల్త్ ఫౌండేషన్ లక్షన్నర ఆర్థిక సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 16 ( మనం న్యూస్ ) : విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, పుట్టగుంట సతీష్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ , లయన్స్ జిల్లా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పుట్టగుంట సతీష్ కుమార్ శుక్రవారం లక్షా యాభై వేల రూపాయల నిధుల విరాళంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ప్రారంభించారు. బొమ్ములూరు కంద్రిక గ్రామ ప్రజలు మంచి నీటికి పడుతున్న ఇబ్బందులు, అవసరాలకు గాను గ్రామ మాజీ సర్పంచ్ కాటూరు విజయ్ భాస్కర్ గ్రామస్తులతో పాటు వెళ్ళి సమస్యను సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.అడిగిన వెంటనే వాటర్ ప్లాంట్ కంపెనీ వారితో మాట్లాడి అతి తక్కువ సమయం లో వాడుకలోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కాటూరు విజయ్ భాస్కర్, సహకార బ్యాంకు డైరెక్టర్ గుల్లపూడి ప్రసాద్ సన్మాన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కంద్రిక గ్రామ పెద్దలు పామర్తి సాంబశివరావు, పామర్తి శివ శంకర్, ప్రవీణ్, బి శివ శంకర్,చీమట పుల్లయ్య, మెడకుధురూ ఏసుపదం,గాలంకి అప్పారావు, గండేపూడి ప్రసాద్,కుందేటి అదాము, మట్టా అచ్చయ,చింతా రంగారావు పాల్గొన్నారు.



# భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

- ఇంద్రకీలాద్రిపై భక్తులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించిన ఎంపీ
- భక్తులతో నేరుగా మాట్లాడి సౌకర్యాలు, క్యూ లైన్లలో వేచి ఉండే సమయంపై ఆరా
- చిన్నారులు, వృద్ధులకు వేడి పాలు పంపిణీ
- వైద్య శిబిరం, భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**విజయవాడ(ఇంద్రకీలాద్రి),అక్టోబర్,16,(వ ునం న్యూస్):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ కనకదుర్గమ్మవారిని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ కేశినేనికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఎంపీ కేశినేని చిన్ని స్వయంగా పరిశీలించారు. క్యూ లైన్లలో వెళ్తున్న భక్తులతో నేరుగా మాట్లాడి, దర్శనానికి ఎంత సమయం పడుతోంది, భక్తులకు అవసరమైన సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు అందించాలని సూచించారు.క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు అందుబాటులో ఉండేలా పరిశీలించడంతో పాటు, చిన్నారులు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. వారికి స్వయంగా వేడి పాలు అందించి ఆప్యాయతను చాటుకున్నారు. భక్తుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గుర్తుచేశారు.

### భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీ కేశినేని చిన్ని సందర్శించారు. అక్కడ భక్తులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు తక్షణ వైద్య సహాయం అందేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో చర్చించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టాలని, క్యూ లైన్ల నిర్వహణలో సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.

### వేద విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చట

ఈ సందర్భంగా వేద పాఠ్యాంశాలను అభ్యసిస్తున్న చిన్నారులతో ఎంపీ కేశినేని చిన్ని సరదాగా ముచ్చటించారు. వారు నేర్చుకుంటున్న వేద విద్య, అధ్యయన వివరాలను అడిగి తెలుసుకుని, చిన్నారులతో ఆప్యాయంగా గడిపారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మెరుగైన సౌకర్యాలు, సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆలయంలో అందుతున్న సేవలు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను ఎంపీ కేశినేని చిన్ని స్వయంగా పరిశీలించడం విశేషం.











# జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ



## ▶▶ జగ్గయ్యపేటలో మొత్తం ఓటర్ల సంఖ్య 43 వేల935

**జగ్గయ్యపేట అక్టోబర్ 16 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో మొత్తం 43 వేల 935 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 20వేల 639, మహిళలు 23, వేల290 మంది, ఇతరులు ఆరుగురు ఉన్నారు. జగ్గయ్యపేటలో పురుష ఓటర్ల కంటే 2 వేల651 మందిమహిళా ఓటర్లుఅధికం. జగ్గయ్యపేటలోని మొత్తం 36 వార్డులకు గాను 72 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశారు. ఇక వార్డుల వారీగా ఓటర్ల వివరాలను చూస్తే ఒకటవ వార్డులో పురుషులు 64 4,మహిళలు 683 మొత్తం ఓటర్లు 13 27, రెండవ వార్డులు పురుషులు 5 9 3, మహిళలు611, మొత్తం ఓటర్లు 1204 మంది, మూడవ వార్డులో పురుష ఓటర్లు 583 మహిళా ఓటర్లు 652 మొత్తం 12 34 మంది ఓటర్లు, నాలిక బావాద్యులు 623 మంది పురుషులు 699 మంది మహిళలు మొత్తం 132 మంది ఓటర్లు, ఐదవ వార్డులో603 పురుష ఓటర్లు 631 మంది మహిళా ఓటర్లు, మొత్తం 12 34 మంది ఓటర్లు, ఆరాబాబా అద్దులు 527 మంది పురుషులు 606 మంది మహిళలు, మొత్తం 1133 మంది ఓటర్లు, ఏడవ వార్డులో 533 మంది పురుషులు 625 మంది మహిళలు, మొత్తం 11 58 మంది ఓటర్లు, ఎనిమిదవ వార్డులో 524 మంది పురుషులు, 555 మంది మహిళలు, మొత్తం 1079 ఓటర్లు, తొమ్మిదవ వార్డులో 5 86 పురుషులు 636 మంది మహిళా ఓటర్లు, మొత్తం 122 2 మంది ఓటర్లు, 11 వ వార్డులో 514 మంది పురుషులు, 539 మంది మహిళలు మొత్తం 10 53 ఓటర్లు, 12వ వార్డులో 650 మంది పురుషులు 708 మంది మహిళలు ఇతరులు 2 మొత్తం 13 60 మంది ఓటర్లు. 13వ వార్డులు 626 మంది పురుషులు 707 మంది మహిళలు ఇతరులు ఇద్దరు మొత్తం 13 35 మంది ఓటర్లు, 14వ వార్డులో 647 మంది పురుషులు 738 మంది మహిళలు ఇతరులు ఒకటి మొత్తం 13 86 మంది ఓటర్లు, 15వ వార్డులో 465 మంది పురుషులు 5 68 మహిళలు, మతం 103 3 మంది ఓటర్లు, 16వ వార్డులో 527 మంది పురుషులు 515 మంది మహిళలు, ఇతరులు ఒకటి మొత్తం 10 43 మంది ఓటర్లు, 17వ వార్డులో 628 మంది పురుషులు 715 మంది మహిళలు మొత్తం 13 43 మంది ఓటర్లు, 18వ వార్డులో 509 మంది పురుషులు, 605 మంది మహిళలు, మొత్తం 1114 మంది ఓటర్లు, 19వ వార్డులో 533 మంది పురుషులు 593 మంది మహిళలు మొత్తం 1116 మంది ఓటర్లు, 567 మంది పురుషులు 637 మంది మహిళలు మొత్తం 1204 మంది ఓటర్లు, 21వ వార్డులో 496 మంది పురుషులు 563 మంది మహిళలు మొత్తం 1060 ఓటర్లు, 22వ వార్డులో 637 మంది పురుషులు 761 మంది మహిళలు మొత్తం 13 98 ఓటర్లు, 23వ వార్డులో 571 మంది పురుషులు 655 మంది మహిళలు మొత్తం 1226 మంది ఓటర్లు, నాలుగవ వార్డులో 525 మంది పురుషులు 576 మంది మహిళలు 1101 మంది ఓటర్లు, 25వ వార్డులో 559 మంది పురుషులు 624 మంది మహిళలు, మొత్తం 1183 మంది ఓటర్లు, 26వ వార్డులో 523 మంది పురుషులు 579 మంది మహిళలు 1102 మంది ఓటర్లు, 27వ వార్డులో 588 మంది పురుషులు 674 మంది మహిళలు మొత్తం 1262 మంది ఓటర్లు, 28 వార్డులో 532 మంది పురుషులు 637 మంది మహిళలు 1169 మంది ఓటర్లు, తొమ్మిదవ వార్డులో 532 మంది పురుషులు 585 మంది మహిళలు మొత్తం 1117 ఓటర్లు, 615 మంది పురుషులు 771 మంది మహిళలు మొత్తం 13 86 మంది ఓటర్లు, ఒకటవ వార్డులో 601 మంది పురుషులు 763 మహిళలు మొత్తం 13 64 ఓటర్లు, రెండవ వార్డులు 592 పురుషులు 736 మహిళలు,మొత్తం 1328 మంది ఓటర్లు. 33 వ వార్డులో 583 మంది పురుషులు 648 మహిళలు, మొత్తం 12 31 మంది ఓటర్లు, 34 వార్డులో 5 79 పురుషులు ,6 22 మహిళలు, మొత్తం 1201 ఓ టర్లు, ఐదవ వార్డులో 653 మంది పురుషులు 730 మంది మహిళలు మొత్తం 13 83 ఓటర్లు, 36 వ వార్డులో 617 పురుషులు 744 మహిళలు మొత్తం 13 61 మంది ఓటర్లు, ఉన్నారు. పట్టణంలోని 22 వా వార్డులో అత్యధికంగా 1398మంది ఓటర్లు ఉండగా, పట్టణంలోని 15వ వార్డులో అతి తక్కువగా 103 మంది ఓటర్లు ఉన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



## ▶▶ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

**మచిలీపట్నం,అక్టోబర్ 16 (మనం న్యూస్):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మచిలీపట్నం నగరంలోని పలు డివిజన్ల పరిధిలో స్వర్ణ వార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను, నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ల స్వీకరణకు అవసరమైన దరఖాస్తు ఫారాలు, చెక్లిస్టులు, డిజిటల్ గడియారం ఏర్పాటు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. నామినేషన్ పత్రాల్లో అభ్యర్థులు పొందుపరిచిన వివరాలు, సంతకాలు, జతచేయాల్సిన ధ్రువపత్రాలు, డిపాజిట్ చెల్లింపు తదితర అంశాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసి నామినేషన్లను స్వీకరించాలని సూచించారు.స్వీకరించిన ప్రతి నామినేషన్కు సంబంధించిన వివరాలను ఎలక్టోరల్ మేనేజ్మెంట్ సిస్టమ్లో అదే రోజు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొత్తాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని, నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయాన్ని కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నామినేషన్ల స్వీకరణలో ఏవైనా లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.





# ఉండవల్లిలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

▶▶ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఉత్సవాలు

▶▶ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో అన్నదానంకు 25,000 వేల రూపాయలు అందచేసిన కొమ్మారెడ్డి కిరణ్



**తాడేపల్లి, అక్టోబర్ 16, మనం న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధతో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నా యని టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ అన్నారు.మంగళగిరి నియోజకవర్గంలోని ఉండవల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో పదో సంవత్సరం నిర్వహిస్తు న్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో టీడీపీ నేతలు పాల్గొని అమ్మవారిని దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో శ్రీ గణేష్ యూత్ ఉత్సవ కమిటీ వారికి అన్నదానం నిమిత్తం 25,000/-వేలురూపాయలు టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులుకొమ్మారెడ్డి కిరణ్ అందచేశారు. ఈసందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ మాట్లా డుతూ, ఉత్సవాల్లో భాగంగా బాల త్రిపుర దేవి, లలితా త్రిపుర సుందరి అలంకర ణలో అమ్మవారు దర్శన మివ్వడం ఆనందంగా ఉందన్నారు.అమ్మవారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని, పదేళ్లుగా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినంద నీయమని పేర్కొన్నారు. అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులువంగ నరేంద్ర,కళ్ళం శివ గోవింద రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టుకు మోక్షం ఎప్పుడు ?



**పెనమలూరు, అక్టోబర్,16,(మనం న్యూస్):** పెనమలూరు మండలం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని తాడిగడప టేకు చెట్లు ఎదురుగా డ్రైనేజీ నిర్మాణం కోసం కల్వర్ట్ తవ్వి పూడ్చకుండా వదిలివేయాడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఉద్యోగం పనుల కోసం వెళ్లే వారు వాహనాలు లేకుండానే వెళ్ళవలసి వస్తోంది. రోడ్డులో నివాసం ఉంటున్న వారు నడిచేందుకు కూడ వీలు లేకుండా ఉంది. వారం రోజులోగా ఇబ్బందులు పడుతున్న అధికార యంత్రాంగం పట్టించు కోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. చీకటి పడితే చాలు వీధి లైట్ లేకపోవడంతో గుంతలో పడతామనే భయంతో ఉన్నారు. డ్రైనేజీ పనుల కోసం విద్యుత్ స్తంబాలు మార్చిన సందర్భంలో వీధి లైట్లు తొలగించారు. దీంతో రాత్రి పూట చిమ్మ చీకటి గా ఉంది ప్రమాదలకు నెలవుగా మారింది. కాంట్రాక్టర్ గాని మున్సిపల్ అధికారులు కనీసం స్పందించడం లేదంటున్నారు. అధికారులు, సిబ్బంది దసరా మామూళ్లు వసూలు చేసుకుంటున్నారు తప్ప స్థానికుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మేయర్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం



విజయవాడ, అక్టోబర్,16,(మనం న్యూస్) విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులో శుక్రవారం ఉదయం మేయర్ ఎన్నికకు సంబంధించి రిటర్నింగ్ ఆఫీసర్, పీడీ హౌసింగ్ రజిని కుమారి పబ్లికేషన్ నోటీసును జారీ చేశారు. రెండవ సాధారణ పురపాలక ఎన్నికల నేపథ్యంలో మేయర్ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలో నామినేషన్ ఫారాలను పొంది, నిర్దేశించిన గడువులోగా సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా, వివిధ వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ ఆఫీసర్లు తమ తమ వార్డుల్లో పబ్లికేషన్ నోటీసులను జారీ చేసి వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 అక్టోబర్ 28వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పబ్లికేషన్లో అకౌంటెంట్ బొమ్మిడి శ్రీనివాస్, వివిధ వార్డుల రిటర్నింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా నాగేశ్వరరావు సంస్మరణ సభ

చందర్లపాడు, అక్టోబర్,16,(మనం న్యూస్): రైతు కూలీ సంఘం( ఆం.ప్ర) ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ యదల నాగేశ్వరరావు సంస్మరణ సభను ఆయన స్వగ్రామమైన చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరిగింది .కామ్రేడ్ నాగేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ (ఎం-ఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముప్పాళ్ళ భార్గవశ్రీ పూలదండతో నివాళులర్పించారు. తరువాత రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఎం. రాంబాబు ,యు .వీరబాబు స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చల్లపల్లి విజయ,రాష్ట్ర నాయకులు ఎం. కామేశ్వరి ,రైతు కూలీ సంఘం పలువురు జిల్లా నాయకులు, గ్రామ నాయకులు, బంధువులు, అభిమానులు ,కుటుంబ సభ్యులు అందరూ కామ్రేడ్ నాగేశ్వరరావు చిత్రపటానికి పూలతో ఘనంగా జోహార్లు తెలిపారు. రైతు కూలీ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ ఎమ్ .రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముందుగా కామ్రేడ్ నాగేశ్వరరావు మృతికి ఒక నిమిషం సంతాపం ప్రకటించారు . సిపిఐ (ఎం-ఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ ముప్పాళ్ళ భార్గవశ్రీ మాట్లాడుతూ- కమ్యూనిస్టు ఉద్యమం ,నిర్మాణం ,వారసత్వం ఉన్నటువంటి కొడవటికల్లు గ్రామంలో వాసిరెడ్డి నాగేశ్వరరావు తదితర అమరుల వారసత్వంగా కామ్రేడ్ యదల నాగేశ్వరరావు తన తుదిశ్వాస వరకు నిలబడ్డాడని అన్నారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకత్వాన నందిగామ ప్రాంతంలో పనిచేస్తూ అమరులైన కామ్రేడ్స్ మందా జార్జి ,కామ్రేడ్ చండ్ర శ్రీమన్నారాయణ , హక్కుల రంగంలో పనిచేసినటువంటి కామ్రేడ్ మహమ్మద్ మన్సూర్ మొ.వారి త్యాగాలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు.వీరందరి ప్రభావంతో కామ్రేడ్ యదల నాగేశ్వరరావు నిలిచి ఎదిగాడు అని అన్నారు.రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వీరబాబు మాట్లాడుతూ ఎన్ని ఒడు దుడుకులు వచ్చినా కామ్రేడ్ నాగేశ్వరరావు సంఘం బాధ్యతలను మీదవేసుకుని ముందుకు సాగుతూ చివరి వరకు నిలబడటం గొప్ప విషయం అని అన్నారు.స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చల్లపల్లి విజయ మాట్లాడుతూ కామ్రేడ్ యదల నాగేశ్వరరావు రెండవ తరగతి చదువుకున్నప్పటికీ రాజకీయాలను బాగా అర్థం చేసుకొని తాను ఎదుగుతూ ,తన కుటుంబాన్ని కూడా చైతన్యవంతులు చేయడంలో చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.సభాధ్యక్షులు యం.రాంబాబు మాట్లాడుతూ- కామ్రేడ్ నాగేశ్వరరావు పేద రైతు కుటుంబంలో జన్మించాడని అన్నారు .ఆయన మేనమామ గారిఊరుఅయిన చందర్లపాడు మండలం,కొడవటికల్లు వచ్చి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్న క్రమంలో 1991లో రైతు కూలీ సంఘం పరిచయమైనప్పటినుంచి తన తుది శ్వాస విడిచే వరకు రైతుకూలీ సంఘంలో చాలా బాధ్యతగా ,విశ్వాసంతో, చురుకుగా పని చేశారని ఈ క్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడిగాను, జిల్లా ఉపాధ్యక్షుడు గాను ఎదిగారు అని అన్నారు .అలాగే సాగు నీటి సమస్య విషయంలో ముఖ్యంగా బీటీ- త్రీ పత్తి వంగడాలను, గ్లైఫోసెట్ కలుపు మందును వినియోగించి అక్రమంగా సాగు చేస్తున్న దానిని వెలుగులోకి తెచ్చి ఆందోళన చేసి దానిని నిషేధించే వరకు జరిగిన ఆందోళనలలోను, కృష్ణా నదిలో ముక్త్యాల నుంచి విజయవాడ వరకు జల రవాణా కోసం డ్రెడ్జింగ్ పనులు చేయడం వలన నదికి ఇరువైపులా ఉన్న ఎత్తిపోతలపథకాలకు ,మంచినీటి ప్రాజెక్టులకు నీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని కనుక దీని పనులను ఆపివేయాలని జరిగిన ఆందోళనలో కామ్రేడ్ నాగేశ్వరరావు చాలా చురుకుగా పాల్గొన్నాడని గుర్తు చేశారు.ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను నాగేశ్వరరావు ఇచ్చిన చైతన్య స్ఫూర్తితో పోరాడి పరిష్కరించుకోవాలని.. ఇదే కామ్రేడ్ నాగేశ్వరరావుకు మనంఇచ్చే నివాళి అవుతుందని ముగించారు. ఈసభలో తదితరులు ప్రసంగించారు కామ్రేడ్ నాగేశ్వరరావు ను గుర్తు చేసుకున్నారు.



# హజ్-2027 యాత్రికుల ఎంబార్కేషన్ పాయింట్ల మార్పు కోసం వినతి



- హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన
- ఎపి రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా

అమరావతి, అక్టోబర్, 16,(మనం న్యూస్): హజ్-2027 యాత్రకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 11 మంది యాత్రికులు తమ ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఎంబార్కేషన్ పాయింట్ల మార్పు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా కి, అలాగే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్. అబ్దుల్ ఖాదిర్ కి వినతులు సమర్పించారు. యాత్రికుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్న హాజీ షేక్ హసన్ బాషా స్వయంగా చొరవ తీసుకుని, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ముంబై అధికారులు సిఈఓ షానవాస్ సి. (ఐఏయస్) మరియు డిప్యూటీ సిఈఓ (ఆపరేషన్స్) మహమ్మద్ నియాజ్ అహ్మద్ ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, ఎంబార్కేషన్ పాయింట్ల మార్పునకు తగిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. యాత్రికుల అభ్యర్థన మేరకు, గతంలో హైదరాబాద్ను ఎంచుకున్న కొందరు యాత్రికులు విజయవాడకు, విజయవాడను ఎంచుకున్న మరికొందరు హైదరాబాద్కు తమ ఎంబార్కేషన్ పాయింట్లను మార్చుకోవాలని కోరారు. అదేవిధంగా, చెన్నై నుంచి విజయవాడకు, విజయవాడ నుంచి బెంగళూరుకు మార్పు కోరిన యాత్రికుల అభ్యర్థనలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. యాత్రికుల ప్రయాణ సౌకర్యాలు, వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభ్యర్థనలను పరిశీలించి తగిన అనుమతులు మంజూరు చేయాలని హజ్ కమిటీ ఆఫ్ ఇండియాను కోరారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హజ్-2027 యాత్రకు వెళ్లే యాత్రికులకు పవిత్ర నగరాలైన మక్కా, మదీనాలో మెరుగైన వసతి, భోజనం, రవాణా మరియు ఇతర అవసరమైన సౌకర్యాలు సముచితంగా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారులను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికుల సౌకర్యాలు, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, రాష్ట్ర హజ్ కమిటీ కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మైనారిటీ సంక్షేమ శాఖ ఎన్.ఎం.డి. ఫరూక్ కి హాజీ షేక్ హసన్ బాషా కృతజ్ఞతలు తెలిపారు.



# కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులకు విస్తృత సౌకర్యాలు

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ,అక్టోబర్,15,(మనం న్యూస్): మూలా నక్షత్రం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు విస్తృత స్థాయిలో తాగునీరు, ఆహార పదార్థాలు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను కల్పించామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచుతూ, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో వారికి స్వచ్ఛమైన తాగునీటిని విస్తృతంగా అందిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా 2026 అక్టోబర్ 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు సుమారు 25 లక్షల వాటర్ బాటిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కేవలం మూలా నక్షత్రం రోజైన అక్టోబర్ 16వ తేదీన ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 3.5 లక్షల వాటర్ బాటిళ్లను భక్తులకు పంపిణీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండే హోల్డింగ్ ఏరియాల్లో ప్రత్యేకంగా తాగునీటి సౌకర్యాలను అందుబాటులో ఉంచడంతో పాటు, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బిస్కెట్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైన సౌకర్యాలు నిరంతరాయంగా అందేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.లక్షలాది మంది భక్తులు ఒకేసారి నగరానికి తరలివచ్చే నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రతకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కమిషనర్ తెలిపారు. భక్తులు సంచరించే మార్గాలు, హోల్డింగ్ ఏరియాలు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేపడుతూ, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. పారిశుధ్య సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటూ పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తాగునీరు, అవసరమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రమైన పరిసరాలు, ఇతర మౌలిక వసతులు సమకూర్చడం ద్వారా వారి యాత్ర సౌకర్యవంతంగా సాగేలా విజయవాడ నగరపాలక సంస్థ సమన్వయంతో సేవలందిస్తోందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.

# సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు కృష్ణా జిల్లా స్థాయి ఎంపికలు

- అక్టోబర్ 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయి పోటీలు
- విజేతలకు గుంటూరులో రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పాల్గొనే అవకాశం
- కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డియస్ఏ) వెల్లడి

మచిలీపట్నం, అక్టోబర్16(మనం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వ ఉద్యోగుల ఎంపిక కోసం కృష్ణా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి తెలిపారు. కృష్ణా జిల్లా స్థాయి ఎంపిక పోటీలు అక్టోబర్ 22 నుండి 24వ తేదీ వరకు జరుగుతాయి. అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, క్రికెట్, ఫుట్బాల్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, వాలీబాల్, వెయిట్లిఫ్టింగ్, పవర్లిఫ్టింగ్, యోగా, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, క్యారమ్స్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్ తదితర 19 క్రీడ విభాగాల్లో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నారు. కొన్ని విభాగాల్లో పురుషులు, మహిళలతో పాటు వెటరన్స్ విభాగానికి కూడా అవకాశం కల్పించారు. అర్హత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు తమ సంబంధిత శాఖల ద్వారా వివరాలు తెలుసుకుని, ఈ జిల్లా స్థాయి ఎంపికల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని అధికారులు కోరారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులకు అక్టోబర్ 28 నుండి 30వ తేదీ వరకు గుంటూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. 22-10-2026 (మొదటి రోజు):అథ్లెటిక్స్ (పరుగులు, జంప్స్, త్రో ఈవెంట్లు), బ్యాడ్మింటన్ (సింగిల్స్/డబుల్స్), పవర్లిఫ్టింగ్, వెయిట్లిఫ్టింగ్, చెస్, యోగా (పురుషులు, మహిళలు), టేబుల్ టెన్నిస్, క్యారమ్స్. 23-10-2026 (రెండవ రోజు): వాలీబాల్, బాస్కెట్బాల్, ఫుట్బాల్, లాన్ టెన్నిస్, హాకీ, క్రికెట్. 24-10-2026 (మూడవ రోజు): స్విమ్మింగ్, కబడ్డీ, ఖో-ఖో, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్ (వివిధ బరువు విభాగాల్లో)

# రెండవ సాధారణ పురపాలక ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

**కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించిన కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ, అక్టోబర్,16,(మనం ప్రతినిధి):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర రెండవ సాధారణ పురపాలక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఉదయం వీఎంసి ప్రధాన కార్యాలయంలోని ఎలక్షన్ సెల్, కౌన్సిల్ బిల్డింగ్, కౌన్సిల్ హాల్, మేయర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంతో పాటు ఆంధ్రా లయోలా కాలేజ్ గ్రౌండ్స్, బృందావన్ కాలనీలోని 9, 11వ వార్డుల రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను సందర్శించి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆంధ్రా లయోలా కాలేజ్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్లు, ఎన్నికల సామగ్రి భద్రత, బ్యాలెట్ బాక్సుల కౌంటింగ్కు సంబంధించిన ఏర్పాట్లను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల సామగ్రిని భద్రపరిచే విధానం, కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన వసతులు, నిర్ణీత సమయంలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను సత్వరమే ప్రకటించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, ఎన్నికల అనంతరం ఎన్నికైన 86 మంది కార్పొరేటర్లకు అనుగుణంగా వీఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ బిల్డింగ్, కౌన్సిల్ హాల్లో అవసరమైన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మేయర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు, అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. అలాగే, బృందావన్ కాలనీలోని 9, 11వ వార్డుల రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. ఆంధ్రా లయోలా కాలేజ్ గ్రౌండ్స్లో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లతో పాటు, ఎన్నికల సామగ్రి భద్రతకు సంబంధించిన చర్యలు పటిష్టంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రతి దశకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అవసరమైన వేదిక, ఇతర వసతులను కూడా ముందస్తుగా సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు ఎ. రవీంద్రరావు, డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ కమిషనర్ డి.ఎస్.ఎస్. శ్రీనివాస్, మేయర్ రిటర్నింగ్ అధికారి, హౌసింగ్ పీడీ రజనీకుమారి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







